నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,15 జూన్ 2024

సిఎం,డిప్యూటీ సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నిమ్మల

పాలకొల్లు,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో కీలకమైన నీటిపారుదల శాఖ మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు శుక్రవారం నిమ్మల రామానాయుడు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించి రైతాంగానికి సేవలు అందించే అవకాసాం ఇచ్చినందుకు సీఎంను కలిసి ఆనందం వ్యక్తం చేశారు. తను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే బడేటి చంటికి తూర్పుకాపు సంఘం అభినందనలు

ఏలూరు,మేజర్‌న్యూస్: శాసనసభ్యులుగా భారీమె జారిటీతో గెలుపొందిన బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని శుక్రవారం స్థానిక పవర్ పేటలోఉన్న బడేటి క్యాంపు కార్యాలయంలో జనసేన ఇంచార్జీరెడ్డి అప్పల నాయుడుతో కలిసి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేసిన తూర్పు కాపు సంఘం నాయకులు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ బలగం సేతుబందు సీతారాం,జిల్లా తూర్పు కాపు సంఘం కోశాధికారి బంకా ప్రసాద్,జిల్లా సెక్రటరీ పిన్నింటి మహేష్ ,మాజీ పరిరక్షణ కమిటీ చైర్మన్ బొరోతు బాలాజీ,విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ,డిఎస్పీ పాల్గొన్నారు.

పోలవరం మరో జిల్లా అవుతుందా?

- ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరుస్తారా?
- త్వరలో సీఎం ప్రాజెక్టు పరిశీలనకు రాక !

ఏలూరు,సూర్యబ్యూరో : ఇప్పటికే గత ప్రభుత్వం రాష్ట్రంలోని 13జిల్లాలను 26 జిల్లాలుగా మార్చి వేసిన సంగతి విధితమే. అందులో భాగంగా ఉమ్మడిపశ్చిమ గోదావరి జిల్లాఇప్పటికే ఏలూరు,ప.గో.జిల్లా, తూ.గో. జిల్లాలుగా మొత్తం 3జిల్లాలుగావిడిపోయాయి. తాజాగా పోలవరం మరో కొత్త జిల్లాగా మారనుందా? అనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం 15 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను రాజమహేంద్రవరం పార్లమెంటు పరిధిలోకి గోపాలపురం, నిడదవోలు, కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గాలు విడిపోగా,కొత్తగా ఏలూరు (పార్లమెంటు) జిల్లా పరిధిలోకి నూజివీడు, కైకలూరు నియోజకవర్గంకలిశాయి. ఈవిధంగా గతంలో ఉన్నవే అయినప్పటికీ జిల్లాలుగా మారిపోయాయి. అయితే ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీఅధినేత,మాజీ ముఖ్యమంత్రిహోదాలో ఇప్పటి ముఖ్యమంత్రి

నారా చంద్రబాబు నాయుడు పోలవరంలో జరిపిన పర్యటనలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పోలవరం ను ప్రత్యేక జిల్లాగా మారుస్తానని ప్రకటించారు. ఇది పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి, తెలంగాణ నుండి విలీనం అయినమండలాలప్రజలకుఎంతో ఉపయోగకరంగా ఉంటుందనిఆనాడు ఎన్నికల ప్రచారంలో తెలిపారు. పోలవరం ప్రాజెక్టు శరవేగంగా పూర్తి చేయాలన్నా ప్రత్యేక యంత్రాంగం ఉంటే బాగుంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇప్పుడు ఎన్నికల ముగిసాయి. ఫలితాలు వచ్చాయి. టిడిపి- జనసేన-బిజెపి కూటమి రాష్ట్రంలో అఖండ విజయం సాధించిన విషయం విధితమే. మరోసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన మంత్రివర్గం ఏర్పాటుఅయ్యి, మంత్రులకుశాఖలుకూడా ప్రకటించారు.ఈ నేపథ్యంలో పోలవరం ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తారా? అనే అంశం ఆ ప్రాంతంలోనూ చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ జిల్లాగా మారిస్తే ప్రస్తుతం ఉన్న 7 మండలాలతో పాటు సమీప మరికొన్ని మండలాలు కొత్త జిల్లాలో కలుపుతారా?అసలు ఇది సాధ్యమేనా? చంద్రబాబు చేసిన వాగ్దానం అమలవుతుందా?అనికూడాప్రజలు చర్చించుకుంటున్నార అతి త్వరలో చంద్రబాబు పోలవరం రాకు కాగా రాష్ట్ర మంత్రివర్గం సమావేశం ఏర్పాటు చేయకముందే,అసెంబ్లీ సమావేశాలకు ముందుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అతి త్వరలోనే పోలవరం ప్రాజెక్టును సందర్శించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రాజెక్టు సందర్శించాక ఎక్కడ నిర్మాణం ఆగిపోయిందో పరిశీలించాకకేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపే అవకాశాలున్నాయి. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి గురించి ప్రాథమిక నివేదికను అధికారుల నుండి ముఖ్యమంత్రి కోరారు. సమీక్ష కూడా జరిపారు. ఇక అతి త్వరలోనే పోలవరం సందర్శించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో పోలవరం నూతన జిల్లా గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేస్తారా? అనే అంశంపై వేచి చూడాల్సిందే.

మంత్రులు నిమ్మల, పార్థసారథికి శాఖల కేటాయింపు

ఏలూరు,సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం రాష్ట్ర మంత్రులకు శాఖలు కేటాయించారు.అందులో భాగంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుండి మంత్రులుగా ఎంపికైన డాక్టర్ నిమ్మ రామానాయుడు కు జల వనరులు, పార్థసారథికి గృహ నిర్మాణం,సమాచార, పౌర సంబంధాల శాఖలు కేటాయించారు. వారు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ సచివాలయానికి పుత్రులు తప్పనిసరిగా రావాలని, శాఖల పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు.

కూటమి ప్రభుత్వ ఐదు సంక్షేమ పథకాల సంబరాలు

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబు నాయుడు ఐదు సంక్షేమ పథకాలపై సంతకాలు చేయగా వాటిని లబ్ధిదారులకు వివరించే కార్యక్రమం వరుసగా మూడు రోజులు నిర్వహించబడునని ఎన్డిఏ కూటమి నేతలు వీరమల్లు నరసింహారావు, కొడాలి వినోద్ , వీరంకి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ముదినేపల్లి లోని ఎన్డీఏ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పెన్షన్ లబ్ధిదారులకు స్వీట్లు పండ్లు పంచారు. మెగా డీఎస్సీ గూర్చి వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు తదితర అంశాలను ప్రజలకు పూర్తిగా వివరించాలన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పక్షాలను కలుపుకొని సంక్షేమ పథకాల గూర్చి వివరించాలని నాయకులను , కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు చలసాని జగన్ మోహన్ రావు , పోసిన పాండురంగారావు , పరసా విశ్వేశ్వరరావు , ఎ ఎన్ బాబు , జాస్తి రాజా , మెటేపల్లి ఆంజనేయప్రసాద్ , బొప్పన సుందర రామయ్య , దారం సుధా , యార్లగడ్డ గంగయ్య , పరసా ఏడుకొండలు , పంతగాని సురేష్ , పాగోలు విజయసాగర్ , వెంకటేష్ పాల్గొన్నారు.

రాష్ట్ర నూతన పాలకులకు అభినందనలు : బోఫ్

ఏలూరు,మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ,మంత్రి వర్గానికి, శాసనసభ్యులకు, పార్లమెంటు సభ్యులకు బహుజన అధికారులు - ఉద్యోగుల సమాఖ్య (బోఫ్) ఒక ప్రకటనలో అభినందన తెలిపింది. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రోజునే ప్రజలు ఆశించే అంశాలైన మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పెన్షన్ 4 వేలకు పెంపు , అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ,స్కిల్ సెన్సెస్ వంటి 5 ప్రతిపాదనలపై నారా చంద్రబాబునాయుడు సంతకాలు చేయడంపై బోఫ్ జాతీయ అధ్యక్షులు దేవరకొండవెంకటేశ్వర్లు హర్ష వ్యక్తం చేశారు.

బిసి,ఎస్సి,ఎస్టి,మైనారిటీలు, ప్రజాస్వామ్యవాదుల స్వీయ గౌరవం, ఆత్మీయ అభిమానాలకు, ఉనికికి, అస్తిత్వానికి భంగం కలగకుండా రాజ్యాంగ పరిధిలో రాష్ట్రాన్ని పాలించి అభివృద్ధి పథంలోకి నడిపిస్తారనే నమ్మకం బోఫ్ నాయకులకు, సభ్యులకు ఉందని వెంకటేశ్వర్లు తెలిపారు.

దేశానికి వెన్నెముక రైతు : ఎమ్మెల్యే బాలరాజు

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: రైతులకు నాణ్యమైన విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలిపారు. జీలుగుమిల్లి లోని రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గిరిజన రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతు, రైతు బాగుంటే మనం బాగుంటాం కాబట్టి రైతులకు ఎరువులు, విత్తనాలు, సకాలంలో అందేలా చెయ్యలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ మండలం లో వేరుశెనగ రైతులు ఎక్కువ ఉన్నారని వారికి విత్తనాలు సబ్సిడీ పై అందించేలా ఉన్నత అధికారులతో మాట్లాతాం అని రైతులకు భరోసా ఇచ్చారు. మండలం లో మొత్తం 2,647 ఎకరాలలో వరి సాగుకు విత్తనాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ గంగాధర్ ,ఏడిపి.బుచ్చి బాబు,సొసైటీ కార్యదర్శి పసుపులేటి కృష్ణమోహన్, విఏఏలు కనకదుర్గ,లావణ్యరష్మీ,విద్య,కూటమినాయకులు పసుపులేటిరాము, సరిపల్లి సత్య నారాయణ రాజు,పేరాబత్తుల రాజు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి - ప్రాణదాతలు కండి

- మల్టీస్పెషాలిటీగా ఏలూరు ఆసుపత్రి : ఎమ్మెల్యే బడేటి

ఏలూరు,మేజర్ న్యూస్: ఆరోగ్యవంతమైన ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగామారాలని శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) తెలిపారు. శుక్రవారం స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవంలో శాసన సభ్యులు బడేటి చంటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మరోకరికి ప్రాణదానం చేయడమేనని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ప్రతినెల రూ.25వేలు విరాళంగా ఇస్తున్న అడుసుమిల్లి సుబ్రహ్మణ్యాన్ని అభినందించారు. ఏలూరు జిల్లా కేంద్ర ఆసుపత్రిని మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అవసరమైన నిధులను తీసుకురావడానికి కృషిచేస్తామని తెలిపారు.ఏలూరు ప్రజలు తమపై ఎంతో విశ్వాసంతో ఉంచిన బాధ్యతను అంకితబావంతో 24 గంటలు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా కృషిచేస్తానని అన్నారు. తొలుత రెడ్ క్రాస్ ఆవరణలో మొక్కలు నాటి, రక్తదాన సేకరణ మొబైల్ వాహనంలో రక్తదాన శిబిరాన్నిఆయన ప్రారంభించారు.అనంతరం రెడ్‌క్రాస్ సేవలలో భాగస్వాములైన పలువురు దాతలకు,అధికార, అనధికారులకు, సిబ్బందిని ఆయన సత్కరించి మెమొంటోను అందజేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏలూరు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్‌సొసైటీ నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు గురించి వివరించారు. రెడ్‌క్రాస్‌సొసైటీద్వారాఉచితంగా విద్య నభ్యసించిన వారికి జిల్లాకలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సహకారంతో ఉద్యోగవకాశాలు కల్పిస్తున్నారనిఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా.శర్మిష్ట, సూపరింటెండెంట్ విజయ, డిసిహెచ్‌పాల్‌సతీష్,ఆలపాటి నాగేశ్వరరావు, నిర్మల, ఆర్.ఎన్ఆర్,మాస్టర్‌కృష్ణారావు, డా.వరప్రసాద్, హౌసింగ్ డియం రవికుమార్,సెట్వెల్ సీఈవో మెహ్రాజ్,డిప్యూటీ డియంహెచ్‌వో నాగేశ్వరరావు,పలువురుడాక్టర్లు,దాతలు,సిబ్బంది పాల్గొన్నారు.

పాటిశుద్ధ్యంపై ఎమ్మెల్యే నాయకర్ ఆకస్మిక తనిఖీ

నర్సాపురం,మేజర్‌న్యూస్ : పట్టణంలో మున్సిపాలిటీ సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం వేకువ జామున,స్థానిక మున్సిపల్ కార్యాలయంనందు పారిశుద్ధ్య కార్మికులతో భేటీ అయ్యి, వారి సమస్యలు తెలుసుకుని, వారికి ప్రభుత్వం తరఫున అండగా ఉంటాం అని తెలియజే సారు.అనంతరం పట్టణంలో తిరుగుతూ, పలుకూడళ్ళలో పేరుకుపోయిన చెత్త,చెత్తతో పుడుకుపోయిన డ్రైనేజిలను మున్సిపల్ అధికారులతోకలిసిపరిశీలించారు. అనంతరం పారిశుధ్య పనులపైపలు సూచనలు చేసి, పట్టణంలో పారిసుధ్యాన్ని మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ పారిశుధ్య అధికారి ప్రభాకర్, సానిటరీ సిబ్బంది, జనసేనపార్టీ పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పోలిశెట్టి సాంబ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

అనధికారిక కట్టడాలు పరిశీలించిన కమిషనర్

నర్సాపురం,మేజర్‌న్యూస్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో అనుమతి లేని కట్టడాలు ఉన్నాయని పలువురు నుండి ఫిర్యాదులు ఉన్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు శుక్రవారం 12వ వార్డులో పరిశీలించారు. రోడ్డు మార్జిన్ లు , డ్రైన్లు ఆక్రమించి నిర్మాణాలు చేసినట్లు పలు ఫిర్యాదులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్ఐ నానాజీ తో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరగాలని, ఆక్రమణలుచేసినవారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

వరదముంపు ప్రాంతాలలో ముందస్తు చర్యలు

- ప్రణాళికలను సిద్ధం చేయాలని జెసి ఆదేశం

భీమవరం,మేజర్ న్యూస్: స్థానిక కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య ఇరిగేషన్, రెవెన్యు అధికారులతో శుక్రవారం సమావేశమై అధిక వర్షాలు కారణంగా గోదావరి పరివాహక ప్రాంతాలలోన్ని వరద ముంపు గ్రామలలో తగిన రక్షణ చర్యలు చేపట్టేందుకు ముందస్తు ప్రణాలకులను సిద్ధం చేయాలని ఆదేశించారు. పెనుగొండ, మొగల్తూరు, ఆచంట, నరసాపురం, యలమంచిలి మండలాల్లోని కొన్ని గ్రామాలు వరద ముంపుకు గురికావడం జరుగుతుందన్నారు. భద్రాచలం నుండి విడుదలయ్యే నీటిని అంచనగా తీసుకుని ముందుగా ఏ మండలాల్లోని ఏయే గ్రామాలలో నీరు చేరవచ్చో ఆయా గ్రామాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. 15 లక్షల క్యూసెక్కుల నీరు వస్తే ఎన్ని గ్రామాలు ప్రభావితం అవుతాయి, అలాగే 20 లక్షలు క్యూసెక్కులు నీరు వస్తే ఎన్ని గ్రామాలపై ప్రభావం ఉంటుంది అనేది ఒక అంచనాకు రావాలన్నారు. చిన్నగొల్లపాలెం వద్ద పరిస్థితులను మెరుగుపరచాలన్నారు. చోక్ పాయింట్స్ బ్లాక్ అవకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.అచ్యుత్ అంబరీష్, కెనాల్స్ ఈ.ఈ ఎం.దక్షిణామూర్తి, డ్రైనేజీ ఈఈ ఎం.వి.వి కిషోర్, నరసాపురం ఇరిగేషన్ ఏఈఈ మోహన్ కృష్ణ, కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ చందన దుర్గాప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ కె.కల్యాణి పాల్గొన్నారు.

29న జాతీయ లోక్ అదాలత్

- న్యాయమూర్తి విజయదుర్గ

నరసాపురం,మేజర్ న్యూస్ : రాష్ట్ర,ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నుండి అందిన ఉత్తర్వులు ప్రకారం జూన్ 29వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు ఉపయోగించుకోవాలని, ఆయా కోర్టులలో పెండింగ్ లో ఉన్న నర్సాపురం టౌన్, రూరల్, మొగల్తూరు, పోలీస్ స్టేషన్ లకు సంభంధించిన రాజీ పడతగిన అన్ని క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, చెక్ బౌన్స్ కేసులు,మోటార్ వాహన ప్రమాద భీమా కేసులు,భూ తగాదాలు ఉభయ కక్షిదారుల అభిప్రాయం మేరకు రాజీ చేసుకోవచ్చునని, అందుకు న్యాయవాదులు, పోలీస్ అధికారులు సహకరించి రాజీ చేసుకొనుటకు సంసిద్ధం న్యాయమూర్తి పి విజయదుర్గకోరారు. సుప్రీంకోర్టు లో పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ చేసుకొనుటకు జూలై 27 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను కూడా కక్షిదారులు ఉపయోగించుకోవాలని తెలిపారు.వర్చ్యువల్‌గా నిర్వహించే ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా సుప్రీం కోర్ట్ లోని కేసులను త్వరితగతిన రాజీచేసుకొనుటకుఈ వెసులుబాటు కల్పించినట్లు ఉన్నత న్యాయస్థానాలు ఉత్తర్వులు జారీ చేసినట్లు 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ తెలిపారు.

యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళిక : ఎంపి

జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామికి శుక్రవారం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్లమెంటు పరిధిలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని, యువత తమ వ్యక్తిగత సమాచారం తమ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు.పరిశ్రమలు తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే రహదారులు మరమ్మతులు నిర్వహించేందుకు కలెక్టర్‌తో సమావేశం నిర్వహించామని,పోలవరంనిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎంపీ తెలిపారు. పార్లమెంటు సమావేశాల్లో ఆయిల్ పామ్ రైతుల సమస్యలు లేవనెత్తుతామని, రానున్న ఆరు నెలల్లో ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చేందుకు ప్రణాళిక అమలు చేస్తామని, సిఎం చంద్రబాబు చేసిన తొలి 5 సంతకాలపై ఆచరణను తప్పక అమలు చేస్తామని ఎంపి మహేష్ యాదవ్ వెల్లడించారు.ఎంపి పర్యాటనలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మరళీ రామకృష్ణ,పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌కు డీప్యూటీ సిఎం పదవి పట్ల హర్షం

ఏలూరు,మేజర్ న్యూస్: రాష్ట్ర ఉప ముఖ్య మంత్రిగా పవన్ కల్యాణ్ ఎన్నిక పట్ల కాపు సంక్షేమ సేవాసంఘ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీరాములు హర్షం ప్రకటించారు.

అలాగే మంత్రివర్గ కూర్పు, శాఖల కేటాయింపు పట్ల ఆయన పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.జనాభా ప్రతిపాదికన 5 గురు కాపులకు మంత్రిపదవులు ఇచ్చారో, అదేవిధంగా నామినేటెడ్ పదవుల్లో కూడా అదేవిధమైన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

సామాజిక వైద్యుడు చేగువేరా

ఏలూరు,మేజర్‌న్యూస్: డాక్టర్ చదివిన చేగువేరా సమాజానికి వైద్యం చేయడంకోసం ప్రయత్నించిన సామాజిక వైద్యుడు,అమెరికా వ్యతిరేక స్వాతంత్ర పోరాటాలకు ప్రేరణ కలిగించాడని ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అన్నారు. ఏ వి ఆర్ విజ్ఞాన కేంద్రం నిర్వహించిన చేగువేరా 96వ జయంతి కార్యక్రమానికి కంప్యూటర్ ప్రిన్సిపాల్ ఎంఎస్ఎన్ లక్ష్మి స్వాగతం పలికి అధ్యక్షత వహించారు. చేగువేరా చిత్రపటానికి గుడిపాటి నరసింహారావు పూలమాల వేశారు. హాజరైన కంప్యూటర్ శిక్షణ కేంద్రం విద్యార్థులు అందరూ చేగువేరాకు జోహార్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సాయి సిద్ధార్థ, లక్ష్మణరావు,హారిక,వాసవి,రేష్మ, విజయ్ కుమార్ రాజ్ కుమార్ విజయ్ కృష్ణ, ప్రవీణ్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పట్ల హర్షం

ఏలూరు,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ సంతకం చేయటాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆహ్వానిస్తున్నది. హర్షం వ్యక్తం చేస్తున్నది. ఈ మేరకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్. నర్సింహా,కె.శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రైతులలో తీవ్రమైన ఆందోళన కలిగించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం,నీతి ఆయోగ్ ఆదేశాల మేరకు గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం రైతులకు మేలు చేసే అంశాల కంటే, నష్టం కలిగించే అంశాలే ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో గడిచిన ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు నష్టదాయకమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు సంతకాల్లో ఒకటి కావడంపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నది.

ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్

ఏలూరు,మేజర్ న్యూస్: ధాన్యం బకాయి సొమ్ములు వెంటనే చెల్లించాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరఫున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. ధాన్యం సొమ్ములివ్వకపోతే సార్వా సాగు చేయలేమంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రబీ ధాన్యం రైతులు, కౌలు రైతులు అమ్మి 40 రోజులు దాటిపోతున్నా ధాన్యం సొమ్ములు ఇంకా చెల్లించకపోవడం అన్యాయమని తెలిపారు. ఎన్నికల ముందు మాత్రం రెండు మూడు రోజులకే ధాన్యం డబ్బులు చెల్లించి , ఎన్నికల అనంతరం పౌర సరఫరాల శాఖ చేతులెత్తేయడం దుర్మార్గమన్నారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించి రైతులకు చెల్లించాల్సిన ధాన్యం బకాయి సొమ్ములను వెంటనే వారికి చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో దాదాపు 240 కోట్ల రూపాయలు ధాన్యం బకాయి సొమ్ములు రైతులకు,కౌలు రైతులకు చెల్లించాల్సి ఉందన్నారు.

కీలక నీటిపారుదల శాఖకు సమర్ధుడు డాక్టర్ నిమ్మల

- సీఎం చంద్రబాబుకు ఆయనపై నమ్మకం
- పాలకొల్లులో రైతుల హర్షం

పాలకొల్లు,మేజర్ న్యూస్: రాష్ట్రంలో కీలకమైన నీటిపారుదల శాఖను డాక్టర్ నిమ్మల రామానాయుడుకు కేటాయించడం పట్ల పెద్ద సంఖ్యలో రైతంగంతోపాటు టిడిపి,జనసేన,బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పాలకొల్లులో శుక్రవారం పాలకొల్లు,నరసాపురం ప్రధాన కాలువ లాకుల వద్దకు చేరిసంబరాలు జరిపారు. ముందుగా కాటన్ విగ్రహానికి పూలమాల వేశారు. కేక్ కోసి అందరికీ పంచారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ప్రధాన మోడీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. మంత్రి రామానాయుడు నాయకత్వం వర్ధిల్లాలి అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మోహన్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలు తెలిసిన రైతు బిడ్డ మన రామానాయుడుకుకీలకమైననీటిపారుదల శాఖను కేటాయించడం మన రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. పాలకొల్లు ఏఎంసీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో రైతాంగ సమస్యలపై పోరాటం చేసిన రామానాయుడుకు కీలకమైన శాఖను కేటాయించడం రైతాంగానికి మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపికి చెందిన రైతు నాయకులు పెచ్చెట్టి బాబు,జీవి,బోనం నాని,రుద్రరాజు సత్యనారాయణ రాజు,కర్నేన గౌరునాయుడు,కోడివిజయభాస్కర్, మామిడి శెట్టి పెద్దిరాజు ,పెనుమత్స రాంభద్రరాజు,బోనం చినబాబు, జక్కంపూడి కుమార్, విన్నకోట గోపి,పీతల శ్రీనివాస్, మాత రత్నరాజు, బొప్పన హరి కిషోర్, చిట్టూరి ఆంజనేయులు, తాళ్లూరి సత్యశ్రీనివాస్, పాలవలస తులసిరావు,మండేల త్రిమూర్తులు, షేక్ షీలార్,సల్మాన్ బాజీ,పొట్నూరి శ్రీనివాస్, గంటా శ్రీనివాస్,విన్నకోట గోపి, బోనం మునుసూబు, ఎలమంచిలి మండలం తెలుగు రైతు సంఘ అధ్యక్షులు చెరుకూరి రామాంజనేయులు, గాది సుబ్బారావు,ధనానిశ్రీరామ్‌మూర్తి,బాలిఏడుకొండలు,మేడిశెట్టి కేశవ, అన్నా బత్తుల దుర్గాభాస్కరరావుతదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్కూల్ కిట్స్ అందజేసిన ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థిని చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఆకాంక్షించారు. స్థానిక శుక్రవారం కస్తూరిభా నగర పాలక ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యార్థుల స్కూలు కిట్స్‌ను విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమ శిక్షణలోపాటు సత్పవర్తన,సంస్కారాన్ని అవవర్చుకోవాలని విద్యే ప్రగతికి సోపానమని పేర్కొన్నారు. తొలుత 24 గంటలు ప్రజలకు సేవలు అందించడానికి ప్రజాసేవకుడిగా వ్యవహరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిఇఓ అబ్రహాం, సమగ్ర శిక్షా అభియాన్ ఎపిసి బి.సోమశేఖర్, మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, పలు విద్యా అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: శేషాచల కొండపై సూర్య నందక గెస్ట్ హౌస్ వద్ద శుక్రవారం సాయంత్రం కారు అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టడంతో ముందు భాగం నజ్జు నజ్జు అయ్యింది. కారులో ఎవరూ లేకపోవడంతో అక్కడ జరిగిన కారు యాక్సిడెంట్ చూసిన వాళ్ళు ఊపిరి పీరుచుకున్నారు. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

ఒకరి రక్త దానంతో మరో ముగ్గురికి ప్రాణ రక్షణ

భీమవరం,మేజర్ న్యూస్: ఒకరి రక్త దానంతో మరో ముగ్గురికి ప్రాణ దానం చెయ్యవచ్చునని, రక్త దానంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించవలసిన భాధ్యత మనందరిపై ఉందని జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య అన్నారు. శుక్రవారం స్పందన సమావేశ మందిరంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ పశ్చిమ గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాత దినోత్సవం కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో బాధితుల శరీరంలో తగినంతగా రక్తం లేకపోతే ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం అని, ప్రతి ఒక్కరిలో అవగాహన, సేవా భావం ఉండాలన్నారు. ఏ ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఏ రక్త ధాతలు, రక్తధాత ప్రోత్సాహకులు 70 మందికి జ్ఞాపికలు, శాలువాలు కప్పి జిల్లా జాయింటు కలెక్టరు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డా.యం. యస్.వి.శివరామ భద్రిరాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వేంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి భాను నాయక్, కోశాధికారి కలిదిండి తిరుపతి రాజు పాల్గొన్నారు.

రక్తదాత కోపల్లిని సత్కరించిన జేసీ ప్రవీణ్ ఆదిత్య

నర్సాపురం,మేజర్ న్యూస్ : ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టరేట్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాతల సన్మాన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్యముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలోని చిట్టవరంకు చెందిన రక్తదాత,చిరంజీవి యువతజిల్లా అధ్యక్షులు కోపల్లి శ్రీనివాస్‌ను సత్కరించిమెమొంటో అందజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్త దానం చేసి ఎందరో జీవితాలను కాపాడుతున్న రక్త దాతలు అభినందనీయులన్నారు.
రక్త దాన శిబిరాలను ప్రోత్సహిస్తూ, 48 సార్లు రక్త దానం చేసిన జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు కోపల్లి శ్రీనివాస్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ బదిరి రాజు, సమన్వయకర్త ఎనుముల సతీష్, చెన్నంచెట్టి నాగు పాల్గొన్నారు.

యాజమాన్య హక్కు చట్టం రద్దుపై న్యాయవాదుల హర్షం

నరసాపురం,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబందిత దస్త్రం పై సంతకం చేయడం పట్ల నరసాపురం బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు హర్షం వ్యక్తం చేసారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు అధ్యక్షతన శుక్రవారం నరసాపురం బార్ అసోసియేషన్ హాల్ నందు నిర్వహించిన సమావేశంలో భూ హక్కు చట్టాన్ని రద్దు చేయడం పట్ల కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, సీనియర్ న్యాయవాదులు కానూరి స్వామి నాయుడు, పోలిశెట్టి నారాయణ స్వామి (బాబ్జీ), పోలిశెట్టి సూరిబాబు, నల్లమిల్లి జోషెఫ్,వంగల వెంకటాచార్యులు,మోచర్ల సత్యకృష్ణ,పూరిళ్ళ శ్రీనివాస్, గునిశెట్టిశ్రీనివాసరావు, చేగొండి బాలాజీ,వైదాని నాగేశ్వరరావు, చదలవాడ జ్ఞాన ప్రకాష్,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్. జి.కుమార్ తదితరులు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ప్రజల ఆస్తులకు భద్రత లేని భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ న్యాయవాదులు సుదీర్ఘ కాలం ఉద్యమం నిర్వహించారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బళ్ళ శ్రీహరి, నారిన శ్రీనివాస్, కొప్పినీడి చిట్టిపద్మజ,నెక్కంటిక్రాంతికుమార్, కె.అమరేశ్వ రావు,దొంగ నరసింహరాజు,గోడి సత్యనారాయణ, గన్నాబత్తుల వల్లభరావు, బొలిశెట్టి నవీన్, కురెళ్ళ సోమశేఖర్,రంపా పుల్లాజీ, దొంగ సుభాష్ బాబు, కోటిపల్లి శ్రీనివాస్ మూర్తి, కొతపల్లి రమేష్, కానూరి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం

నర్సాపురం,మేజర్ న్యూస్ : ప్రబుత్వ ఆసుపత్రి బ్లడ్ స్టోరేజ్ యూనిట్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యములో వరల్డ్ బ్లడ్ డోనర్ డే సందర్భంగా ఆసుపత్రిలో శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సుప్రియా మాట్లాడుతూ దేశములో రక్తము ఆవశ్యకత ఎక్కువగా ఉన్నందున మగ, ఆడ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్న ఎవరైనా రక్తదానం చేయవచ్చు. పురుషులు ప్రతి మూడు నెలలకు ఒకసారి సురక్షితంగా దానం చేయవచ్చు, మహిళలు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రక్త దానం చేయవచ్చు అని అన్నారు. ఐసిటిసి హెల్త్ కౌన్సెలర్ జి.జేసు ప్రసాద్ బాబు మాట్లాడుతూ మన ప్రభుత్వ ఆసుపత్రి లో బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఉన్నదని 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు వారు రక్తదానం చేయడం మంచిదని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం పై సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ స్టోరేజ్ యూనిట్ జనరల్ ఎల్‌టి కె.రవి, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఎల్టీ మహేష్,ఆసుపత్రి డిఈఓ సుధా రాణి వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్ పాలెంలో రక్తదాన శిబిరం

నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ : ప్రపంచ రక్త దాతల 20వ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని య ర్రం శెట్టి వారి పాలెం గ్రామపంచాయతీ వద్ద దాతలు రక్తదానం చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ యర్రం శెట్టి నాగముత్యమాంబ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయములో ఎంతోమందికి రక్తం అవసరం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి సర్పంచ్ ధన్యవాదములు తెలిపారు. డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి ప్రసాద్ మాట్లాడుతూ యువకులు ఎక్కువగా రక్తదానం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కిరణ్ రమేష్ రెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ సతీష్, ఏఎన్ఎం రత్నమాల,ఏఎంసి వైస్ చైర్మన్ ఎర్రంశెట్టి బాబులు, ఎంపీటీసీ ఆకన శ్రీదేవి శ్రీనివాసు,తలగం శెట్టి శ్రీదేవి వాసు, గుబ్బల లక్ష్మణ్, సెక్రటరీ కే రఘురాం పాల్గొన్నారు.

పాలకొల్లు వైసిపి ఇన్‌చార్జ్‌గా ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్?

పాలకొల్లు,మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఘోర పరాజయం పొందిన సంగతి విధితమే, పాలకొల్లు వైసిపి పార్టీ నుండి పోటీ చేసి ఓటమి చవిచూసిన గుడాల శ్రీహరి గోపాలరావును పాలకొల్లు ఇన్చార్జిగా మార్చే యోచనలో అధిష్ఠానం ఉన్నట్టు తెలిసింది, యలమంచిలి మండలం జడ్పీటీసీగా గెలుపొంది అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉమ్మడి జిల్లాలో పనిచేసిన కవురు శ్రీనివాసు పాలకొల్లు నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులు, ఎమ్మెల్సీగా పదవి చేపట్టి సంవత్సరం పూర్తి కావస్తుంది, మరో ఐదు సంవత్సరాలు శాసనమండలిలో కొనసాగే అవకాశం ఉన్నందున పాలకొల్లు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి మరోసారి ఇన్చార్జిగా నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయని అనుకుంటున్నారు.

ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుకు ఐలు హర్షం

ఏలూరు,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు పై ఐలు ఉమ్మడి పశ్చిమగోదావరి గోదావరి జిల్లా అధ్యక్షులు వి. శైలజ, ప్రధాన కార్యదర్శి కామన మునిస్వామి జిల్లా కమిటీ తరపున హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం నాడు రెండో సంతకంగా ఈ చట్టాన్ని రద్దు చేసారు. రాష్ట్రంలోని ప్రజల సిరాస్తుల హక్కులకు భంగము కలిగే విధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో అమలులోకి తీసుకు వచ్చిన భూ యాజమాన్య హక్కు చట్టంను రద్దు చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్, న్యాయవాదులు ఆధ్వర్యంలో రాష్ట్రంలో నాలుగు మాసాలు కోర్టు విధులను బహిష్కరించి అనేక రూపాల్లో ఆందోళనలు చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకివచ్చిన వెంటనే రద్దు చేయడం న్యాయవాదుల,ప్రజల ఆస్తుల రక్షణకు చట్టం రద్దు ఒక నిదర్శమని వారు అన్నారు.

ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు

పండుగ ప్రశాంతంగా జరగాలి
- గోవధ నిషేధం

ఏలూరు,మేజర్ న్యూస్ : ఈనెల17వ తేదిన ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పండుగ నేపథ్యంలో శుభాకాంక్షలు తెలియ చేసిన ఏలూరు జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా ఎస్పీ వెల్లడించారు. మత పెద్దలతో సమావేశమై మతసామరస్యాన్ని కాపాడుతూ,శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని పోలీస్అధికారులు ముస్లిం పెద్దలతో సమావేశాలు నిర్వహించాలి అని ఆదేశించారు.ప్రశాంత వాతావరణంలో సుఖ సంతోషాల నడుమ ముస్లిం సోదరులు కుటుంబ సభ్యులతో బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ. ఈనెల 17వ తేదీన ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ జరుపుకోనున్న నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండగ జరుపుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తంగా గో సంరక్షణ చట్టం-2017 అమలులో ఉంది. గోవులను ఒక చోట నుండి మరొక చోటుకు తరలించే క్రమంలో తగిన పత్రాలను కలిగి ఉండాలని అన్నారు.గోవులను వదించడం పూర్తిగా నిషిద్ధం. ఈ చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే, అట్టివారిపై చట్ట ప్రకారం కఠిన శిక్ష పడేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ మేరీ ప్రశాంతి హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా సరిహద్దుల వద్ద చెక్పోస్టులను ఏర్పాటు చేసి గోవుల రవాణాపై నిరంతరం గట్టి నిఘా పెంచడం జరిగిందని అన్నారు.మతసామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తీవ్రంగా హెచ్చరించారు.బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఉంటే, ప్రజలు వెంటనే అప్రమత్తమై ఏలూరు పోలీసు వాట్సాప్ నెంబర్ 9550351100 లేదా 112 కు సమాచారాన్ని అందించాలని జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రదు పట్ల హర్షం

భీమవరం,మేజర్ న్యూస్: స్థానిక ప్రకాశం చౌక్‌లో శుక్రవారం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం అనంతరం రెండో సంతకం పెట్టడంతో భీమవరం బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచిపెట్టారు. రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రాదు పై పెట్టడం మాకు చాలా ఆనందాన్ని కలిగించిందని ఇచ్చిన హామీను నెరవేర్చిన వారికి భీమవరం బార్ అసోసియేషన్ తరుపున పాలాభిషేకం చేశామని వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమణారావు, జనసేన లీగల్ సెల్ కన్వీనర్ ఉండవల్లి రమేష్ నాయుడు, బిజెపి ఆర్టిఏ సెల్ కన్వీనర్ జి సురేష్, నీలాపు రమేష్, సాంబ్రాణి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

పెనుగొండ,మేజర్ న్యూస్: పెనుగొండ మండలంలోని కొఠాలపర్రు గ్రామం నందు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. విజయ కుమారి పాల్గొని మాట్లాడారు. పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని టీచర్లను ఆదేశించారు. 2023 -24 విద్యా సంవత్సరం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఒకటవ తరగతిలో చేరుతున్న విద్యార్థులకు అర్హత పొందిన విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించబడినదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, డబ్ల్యు పి ఎస్ ,అంగన్వాడీ కార్యకర్తలు ,ఆయాలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభిమానుల కోసం ఎమ్మెల్యే చింతమనేని వినూత్నంగా క్యూ ఆర్ కోడ్ కోడ్ విధానం

మై ఫోటో విత్ చింతమనేని"విధానంతో అభిమానుల ఫోన్‌లోకి ఫోటోలు

పెదవేగి,మేజర్న్యూస్: 3దశాబ్దాల చరిత్రను తిరగరాస్తు భారీ మెజారిటీతో గెలుపొందినఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌నీ కలవటానికి దెందులూరు సహా పలు ఇతర నియోజకవర్గాలు నుంచి సైతం నిత్యం దుగ్గిరాల క్యాంపు కార్యాలయానికి వేలాదిగా తరలి వస్తున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.తమ అభిమాన నాయకుడుతో కలిసి ఫోటో దిగాలనీ ఎంతో దూరం నుంచి ఎంతో ఆశతో వచ్చి ఫోటో దిగినా కూడా, ఆ భారీ కోలాహలంలో ఆ ఫొటోస్ కావాలి అంటే అక్కడ ఎవరిని అడగాలో తెలియక, ఆ ఫోటో తమకు చేరలేదని వారు నిరాశ చెందకుండా ఉండేలా, ప్రతి విషయంలోనూ తన ప్రజల ఇష్టాలకే తొలి ప్రాధాన్యం ఇచ్చే ప్రజా నాయకుడుగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈసారి కూడా తన అభిమానుల సౌలభ్యం కోసం ఒక వినూత్న విధానానికి శ్రీకారం చుట్టారు.ప్రజలకు ఎంతో చేరువ అయిన వాట్సప్ యాప్‌ను క్యూఆర్ కోడ్ ద్వారా అనుసంధానం చేస్తూ "చింతమనేని మీడియా విభాగం" ఆధ్వర్యంలో , "మై ఫోటో విత్ చింతమనేని" అనే వినూత్న సాంకేతిక విధానాన్ని అమలు చేస్తున్నారు.